# వక్రదృష్టి

## కొండుభట్ల రామచంద్రమూర్తి

**దుష్ట చతుష్టయం సంగతి నాకు తెలియదుగాని, మా దుష్టత్రయం మటుకు యింకెవరూ లేనప్పుడు అరమరికలు లేకుండా మాట్లాడుకుంటాం, గంటల తరబడి.**

అరబ్ ఆయిల్ ఎంబార్గోనుంచి మా వార్డు కౌన్సిలర్ విలాస జీవితం దాకా అన్నీ దొర్లుతుంటై. కాకపోతే ముగ్గురం బ్రహ్మచారులం కాబట్టి కొంచెం ఎక్కువగానే సెక్స్ గురించి చర్చిస్తుంటాం. బ్రహ్మచారులం అంటే పెళ్ళిళ్ళుకాలేదన్నమాట. మా ప్రసాదు, రవి. ఇద్దరూ గుండె గల వెధవలు, కాలాన్ని ఖులాసాగా గడిపేస్తారు. రవి మరీ సిగ్గూ ఎగ్గూ లేకుండా తయారయాడు. వారానికో చిలకతో కులుకుతూ పైగా ఆ విషయాన్ని సమర్థిస్తూ ఏదో ఐడియాలజీ రంగు పూద్దామని ప్రయత్నిస్తాడు. ప్రసాదు మాత్రం ఏదో కక్కుర్తిపడ్డా చర్చకు వచ్చేసరికి విషయాన్ని మారుస్తాడు.

రవి ఎం.కాం ఫస్టుక్లాసులోనెగ్గి మూడేళ్ళ క్రితం బ్యాంకులో జూనియర్ ఆఫీసరుగా చేరాడు. ఇరవై ఏడేళ్ళదాకా వుంటై. చేతి నిండా డబ్బు వుండటం, అందగాడు కూడా కావటంతో వాడు ప్రత్యేకించి కష్టపడి పరుగెత్తాల్సిన అవసరం లేదు. వాడికోసం చాలా మంది పడిచస్తారుట. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా వుంటాడు. నేనెప్పుడయినా, 'నువ్విలా తాగుతూ తిరుగుతూ పరుగెడుతూంటే నలభై ఏండ్లకే సుఖరోగాలతో తీసికొని మరీ చస్తావురా' అని అంటే వాడు 'చాలురా. నలభైదాకా రాజాలా బ్రతుకుతే. నన్ను చూసి ఎందుకురా కళ్ళల్లో నిప్పులు పోసుకుంటావు' అంటాడు.

ప్రసాద్ ఎ. జి. ఆఫీసులో యు. డి. క్లార్కు. ఎం. ఏ పాసై అతి కష్టం మీద యీ ఉద్యోగం సంపాదించాడు. ఉత్త నాలి వెధవ. అన్ని విషయాలూ, అందరి విషయాలూ చెవులు రిక్కించుకుని వింటాడు గాని తన విషయం మాత్రం చాలా క్లుప్తంగా చెపుతాడు. సాధు స్వభావుడు. తన బ్రతుకేదో బ్రతుకుతాడు. ప్రసాదూ నేనూ 1947 లో ఒకే నెలలో పుట్టాం.

ఇక నేను యూనివర్సిటీలో సైకాలజీ లెక్చరర్‌గా వెలిగిపోతున్నాను. తరగనంత ఆస్తి వుంది. అందంగా వుంటానని అందరూ అంటారు. కాని ... మీరు నమ్మినా నమ్మకపోయినా నేను మటుకు యింతవరకూ శారీరకంగా మలినం కాలేదు. శారీరకంగా అని ఎందుకంటున్నా నంటే మనస్సు ఎప్పుడూ మాట వినదు మరి. నేను చదివిన పుస్తకాలు, పెరిగిన ప్రభావం పరిసరాల ప్రభావం వల్లా నమ్మిన సిద్ధాంతాల కారణంగా నాకు కొన్ని కచ్చితమైన అభిప్రాయాలున్నాయి. క్లీన్ క్యారెక్టరు ఆడవాళ్ల కెంత ముఖ్యమో మగవాళ్లకూ అంతే ముఖ్యమని నా నమ్మకం. కాబట్టి పెళ్లయేదాకా ఎటువంటి కోరికలు కలుగకుండా అనుభవజ్ఞులు పుస్తకాల్లో చెప్పినట్టు నికార్సయిన బ్రహ్మచారిలా చన్నీళ్ల స్నానం చేయటం, కాఫీ, టీ, సిగరెట్లు తాగకపోవటం, సినిమాలు చూడకపోవటం, చెడ్డపుస్తకాల జోలికి పోకుండా వుండటంలాంటి మంచి అలవాట్లను ఏర్పరచుకున్నాను. వీటికి భిన్నంగా ఏమయినా వుంటే అది రోజూ పబ్లిక్ గార్డెన్స్‌లో యీ వెధవలిద్దరితోగడిపే రెండు గంటలే.

ప్రతి సాయంత్రం అయిదున్నరకల్లా బషీర్‌బాగ్‌లోని 'క్లాస్' రెస్టారెంటుకు ముగ్గురం చేరుకుంటాం. అక్కడ సర్వేశ్వరు లంతా పేరుపేరునా మాకు దోస్తులే. ముగ్గురం రాగానే, చెప్పకుండానే అలవాటు ప్రకారం దోపే తీన్ చాయ్ (రెండూ బై మూడు టీ) తెచ్చి పోస్తారు. టీ సేవించి, డబ్బులిచ్చి హాయిగా నడుస్తూపోయి పబ్లిక్ గార్డెన్సులో గుండ్రంగా కూర్చొని వచ్చేపోయే జంటలను చూస్తూ, కామెంట్సు చేస్తూ ఏడున్నరదాకా కాలక్షేపం చేసి కొంపలకిచేరటం రివాజు. ఎవరికి ఏ పని వున్నా ఏడున్నర తరువాతే.

అదో ఆదివారం సాయంత్రం. మామూలుగా కూర్చొని మాట్లాడుకుంటున్నాం వాగ్యుద్ధం క్లయిమాక్సుకొస్తోంది.

"ఏరా రంగా! ఉరఫ్ ప్రవరాఖ్యా! నువ్వు క్లాసు తీసుకున్నపుడు ఏ స్టూడెంటు కన్యను చూసిగాని లేక మీ అల్ట్రా మోడరన్ లెక్చరర్ వర్ధనం తారసపడ్డప్పుడుగాని లేకపోతే బజారులో ఏ అప్సరసనో చూసికాని చలించలేదని నమ్మమంటావా?" అని రవి నిలదీశాడు.

'అనను. మీకంటే నేనే ఎక్కువ చలించి యుండవచ్చు. ఎందుకంటే ఎప్పుడూ అలా నీచంగా ఆలోచించ వద్దనుకుంటూ అదే ఆలోచిస్తుంటా హిరణ్యకశిపుడు హరిని తలచినట్లు. అయితే ఆ తలపు క్షణం మాత్రమే. దానిని వెంటనే తరిమివేస్తాను.'

'మరి అది మానసిక వ్యభిచారం కాదా? అది పిరికివాళ్ల లక్షణం' రవి సర్టిఫికేటు.

'అయితే నువ్వూ రంగనాయకమ్మగారి రామాయణంలో రాముడిలాగే అన్నమాట' నాలి వెధవ ప్రసాద్ వాడి బాణం.

'ఆఁ! అంతే. కాని వకటే తేడా. ఆ రాముడికి సీతవుంది...' అంటూ అలాగే నోరు తెరచుకొని, గుడ్లు మిటకరించుకొని చూస్తూ వుండిపోయాడు. మేమిద్దరం తిరిగి వాడు చూస్తున్నవేపు చూసి మేమూ దాదాపు అంతే అయిపోయాం. ఇంకా తేరుకోకుండానే కలవరిస్తున్నట్లు "వండరఫుల్!" అన్నాడు రవి.


ఒక అందమయిన జంట. ఆమె అధునాతనంగా అలంకరించుకొంది. బంగారు వన్నె శరీరం. నల్లని, చక్కని తలకట్టు. చక్రాల్లాంటి కళ్లు. ప్రశాంతంగా వున్న గుండ్రటి మొహం. తెల్లటి స్లీవ్‌లెస్ జాకెట్టు. అదేరంగు నైలెక్స్ చీర. చేతిలో నల్లటి వ్యానిటీ బాగ్. చూడగానే 'శాంతి దేవత' అనిపించి గౌరవభావం ఏర్పడింది. అది ఎక్కువసేపు నిలువలేదు. మళ్లీ మామూలు ధోరణిలో ఆలోచనా స్రవంతి. అది ఆమె తప్పుకాదు. మా తప్పూకాదు. వయస్సు తప్పు. ప్రకృతి తప్పు. దేవుడితప్పు. కొద్దిగా అతిగా ముస్తాబవటం మూలానో ఏమో యిరువై ఏండ్ల స్త్రీలా కనపడుతోంది. కాని పద్దెనిమిదికి మించి వుండవని మనస్సు నొక్కి చెపుతోంది. చేతులూపు

కుంటూ ఏదో మాట్లాడుతోంది. అతను తలూపుతూ, సన్నగా నవ్వుతూ ఆమె భుజం మీద చేయివేసి నడుస్తున్నాడు. అతని వయస్సు దాదాపు యాభై వుంటుంది. గచ్చ

వాళ్లను చూడ్డంలో మునిగి పోయాం. ఆమె ఏవో కబుర్లు చెపుతూంటే అతను ఆమె తల నిమురుతూ వింటున్నాడు.

ప్రసాద్ సన్నగా 'ఏరా, ఆ ఏంజల్ అతని

సేటు బాగా వున్నవాడిలా వున్నాడు. మంచి సరకునే పట్టాడు. అదోచూడు ఆవిడ వగలు. చేసుకున్న భార్యకు అంతగా మాట్లాడి ఆకట్టుకోవాల్సిన అవసరం ఉండదు!' గవి



కాయరంగు సూట్‌లో వచ్చగా బలిష్టంగా మంచి హుందాగా వున్నాడు.

వాళ్లు మమ్మల్ని దాటుకుంటూ వెళ్తున్నారు. "పోయిన వారం వస్తారని వెయ్యి కళ్లతో ఎదురు చూశాను. బాగా డిజప్పాయంట్ చేశారు"అంటోంది. అతనేదో సమాధానం చెప్తున్నాడు. రవి 'కంగ్రాట్యులేషన్స్ ఓల్డ్ బాయ్'అని కొంచెం పెద్దగానే అన్నాడు. ఎక్కడ వింటారో, ఏం రాద్ధాంతం అవుతుందోనని హడలి చచ్చాను. కాని మా ఉనికిని గూడా గమనించనట్లు వెళ్లి యిరవై గజాల దూరంలో కూర్చున్నారు.

'రేయ్ రంగా. యిక్కడుంటే డైలాగులు వినపడవు. పద దగ్గిరగా పోయి కూర్చుందాం' అని లేవబోయాడు రవి.

'వద్దు కూర్చో. బావుండదు'అని బలవంతాన కూర్చోబెట్టాం నేనూ, ప్రసాద్.

మాట్లాడుతున్న విషయం మరిచిపోయి

కంటే చాలా చిన్నదిలాగుంది. సెకండ్ మ్యారేజేమో' అన్నాడు.

'కావచ్చు' అన్నాన్నేను.

'నాన్సెన్స్. యిదేదో హైక్లాసు సరకురా.

రీజనింగ్ బాగానే వుందనిపించింది.

ఆమె ఏదో చెపుతూ పెద్దగా నవ్వుతూ రెండు అరచేతులమధ్యా మొహం పెట్టుకొని అతని వళ్లో తలపెట్టి తెరలు తెరలుగా

# ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

**టి. వి. మద్రాసు.**

అత్తగార్లందరూ ఒకనాటి కోడళ్ళు అన్న సంగతి మరిచి పోతారు. ఎందుచేత?

అనుభవించిన సుఖం మరిచి పోవచ్చును. గాని కష్టం మరిచి పోలేరు కదా—అంచేత కోడలు రాగానే పాత కోడలు— అత్తగా రూపాంతరం చెంది— తన కోడలిమీద విరుచుకు పడడం ప్రారంభించుతుంది.

**ఎన్. ఎల్. డి. కర్నూలు.**

స్త్రీ పవిత్రతకు చిహ్నమేది?

మనస్సు. అది కనిపించదు. . . అందుచేతనమ్మితే నమ్మండి. లేకపోతే లేదు.

**జె. ఆర్. ఆర్. విశాఖపట్నం.**

అంతా ఆదర్శాలు వల్లెవేసే వారే గాని ఆచరించే వారు తక్కువగా వుంటారెందుకు?

ఆదర్శాల కోసం పోరాటం సాగించడం సులభం— వాటికోసం బ్రతకడం కంటే. అందుకే వల్లె వేసి గోల చేస్తారు.

**ఎస్. బి. ఆర్. విశాఖపట్నం.**

మిమ్మల్ని కొందరు నీచంగా మాట్లాడతారు. మీకేం అనిపిస్తుంది?

నిజం చెప్పనా? న్యూనతేనా గౌరవమేనా ఉన్నతులకే కల్గుతుంది కాని నీచులకెలాకల్గుతుందిచెప్పండి? సూర్య చంద్రులకే గ్రహణం కాని చుక్కలకి కాదు కదా. ఏమంటారు?!

**పి. ఎస్. ఆర్. విజయవాడ.**

పసి వాళ్లని దేవుళ్ళంటారెందుకు?

పిల్లలెప్పుడూ వెలుగుకేసి తిరుగుతారు. అందుకే పెద్దలంతా కూడా మళ్లీ పిల్లలవుతే బాగుండును. వెలుగే కదా విజ్ఞానం? విజ్ఞానమే కదా— దైవం?.

**వి. కె. ఎస్. ఆర్. దొమ్మేరు.**

మీ ప్రశ్నలు వింటుంటే నాకు తల పుడుతోంది. రెండు యాస్ప్రోలు వేసుకుంటాను.. . .

వద్దు. మీరు సలోఫెన్‌కి మారండి. మాకు లాభం!

**కె. వి. ఆర్ శాసనకోట.**

ఆడది ఒక్కసారి పోగొట్టుకొంటే తిరిగి సంపాదించుకోలేనిది ఏమిటి?

ఆత్మగౌరవం.

**ఎం. ఎస్. తాడిపత్రి.**

అక్టోబరు 2న ఒక బ్రాందీ షాపునకు లైసెన్సు యిచ్చింది మన ప్రభుత్వము.

గాంధి పేరు చెప్పి ఆ రోజు అహూతులకి సోపీ డ్రింకు పోసినా నా కాశ్చర్యం వేసేదికాదు! మన ప్రభుత్వం—

**ఎస్. ఎస్. కావలి.**

మీకు అంత చదువు కూడా లేదు కదా— మరి మీ గర్వానికి కారణం?

అదే నాకూ అర్థం కాకుండా వుంది బ్రదర్. మీ సమాధానాలు అంత సంస్కారికంగా వుండవంటాను. మీరేమంటారు?

నిజమే. సంసార పక్షంగా వుంటాయంటాను. మీకు— బూటకపు సంస్కారం కావాలా? నిజం కావాలా?

**ఎస్. ఎస్. ఆర్. బిలాస్‌పూరు.**

మనుషులందరూ అజ్ఞానులే నంటాను. మీరే మంటారు?

తమ పరిశోధనకి డాక్టరేటు యివ్వాలంటాను.

**సి. ఆర్. ఎస్. హైద్రాబాదు.**

నా పుట్టుకనుండి యిప్పటివరకూ దరిద్రంతో సతమత మవుతున్నాను . . . ఆత్మశాంతి లేదు.

దరిద్రం సిగ్గుపడవలసినది కాదు సార్, ఆత్మశాంతి లేకపోయినా— ఆత్మ విశ్వాసం కోల్పోనంతవరకూ— ఏం ఫరవాలేదు . . దరిద్ర నారాయణుల దేశంలో మనదే— అధిక సంఖ్య . .

---

# వక్రదృష్టి

నవ్వుతోంది. అతనూ నవ్వుతూ కళ్ళు తుడుచుకుంటున్నాడు.

'అదృష్టవంతుడు' నాకు తెలియకుండానే మనసు అనుకొంది.

ఇప్పుడామె అతని తొడని తలగడాగా చేసుకొని పచ్చికమీద పడుకుంది. అదేపనిగా గాలిలో చేతులు ఊపుతూ ఏదో చెపుతుంటే అతను ప్రేమగా ఆమె కళ్లల్లోకి చూస్తూ వింటున్నాడు.

'ఏవిట్రా. ఎప్పుడూ ఆమే మాట్లాడుతోంది. ఉత్తి కబుర్లతోనే కాలక్షేపం చేసేస్తున్నారే' ప్రసాద్ ఎంక్వయిరీ.

'చాలా బాబూ యీ ముసలి పీనుక్కి. పగలల్లా వ్యాపారం పరుగులో హూనం అయి వుంటారు. సాయంకాలానికో అందాల బొమ్మని తెచ్చుకొని యిలా వాగిచ్చి సంతోషిస్తారు. పచ్చ కాగితంతో రెండు గంటల తిలోత్తమా సాన్నిధ్యం మరియు ఆమె వాణి!' వ్యాపారస్తులతో తనకున్న అనుభవాన్నిబట్టి అన్నాడు రవి.

ముగ్గురి ఆలోచనలు ఆ జంట చుట్టే పరిభ్రమిస్తున్నాయి.

చెప్పొద్దూ. నాకు మొదట్నించీ కొంచెం కొంచెంగా అసూయ పేరుకొంటోంది. అటు చూస్తున్నకొద్దీ వళ్లు వేడెక్కుతోంది. అతని మీద కోపం వస్తోంది. పెద్ద విలన్‌లా కనిపిస్తున్నాడు. దొంగ రాస్కెల్. ఎంత వ్యాపారం చేసి అలసిపోతే మాత్రం హాయిగా యింటికిపోయి భార్యను తీసుకొని ఏ సినిమాకో, షైరుకో పోరాదా. భార్య అనాకారేమో. పాపం. అయినా మాత్రం. ఆమెనలా వదిలేసి యీ సీతాకోక చిలకతో విహారమా. ఎందరు అనాకారి భార్యలతో చక్కగా సంసారం చేయడం లేదు. ఛ. ఛ. ఎంత నీచం. విలువలు మరీ దారుణంగా పడి పోతున్నాయి. ఇదేం వ్యాధి. ఇంత లేటు వయసులో. వెరైటీ కావాలి వెరైటీ. యిలా నా ఆలోచనలు సాగుతున్నై. కోపం ఎక్కువవుతోంది. కోపగించుకోవటానికి నాకే అధికారముంది. రవికి ప్రసాద్‌కి లేదు. వాళ్లూ నేరస్తులే గదా.

ఏడున్నర కావస్తోంది. వాళ్లు లేచారు. ఇటే వస్తున్నారు. 'ఈసారి మమ్మీ లేకుండా వస్తే నేను మాట్లాడను'ఆమె బుంగమూతి పెడుతూ అంటోంది.

రవి ఉలిక్కిపడి ఆశ్చర్యంగా నా వేపు చూశాడు,

"మళ్లీ ఆదివారం తప్పకుండా వస్తానమ్మా. కాదు. కాదు. వస్తామమ్మా. అమ్మ కూడా వస్తుంది. అవునూ. నీ హాస్టలు మేట్రన్‌కు ట్రాన్సఫర్ అయిందట కదూ."

"అవును. కొత్తావిడెలాటి దొస్తుందో"

"జాగ్రత్తగా వుండాలమ్మా. రోజులు మంచిగా లేవు" అంటున్నాడతను.

అంతలో ఐస్‌ఫ్రూట్ అమ్ముతూ కుర్రాడు వచ్చాడు.

ఆమె చిన్నపిల్లలా గెంతుతూ "డాడీ. ఐ వాంట్ ఐస్ ఫ్రూట్"అని గోముగా అడుగుతోంది.

మా మొహాలు నల్లబడ్డయ్. రవి తల దించుకున్నాడు. ప్రసాద్ ఎటోచూస్తున్నాడు. నా తల తిరిగి పోతోంది. కడుపులో చెయ్యి పెట్టి తిప్పుతున్నట్టు వికారంగావుంది. నేనంటే నాకే అసహ్యంగా వుంది. ఆత్మహత్య చేసుకోవాలనిపించేటంత బాధ. హృదయం గోల పెడుతోంది. 'నీ చదువు నేర్పిన సంస్కారం యిదేనా?'అని వెక్కిరిస్తోంది.

రోజూ బడబడా వాగుతూ, సంతోషంగా యిళ్లకుపోయే ముగ్గురం తలలు వేలాడేసుకుని మాటా మంచీ లేకుండా దారిపట్టాం.